# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 168 | వరంగల్ | ఆదివారం, 22 మార్చి 2026 | పేజీలు : 02





# ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ పాలకుర్తి వాణి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా.. వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 22న సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం చెందిన నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద సంఖ్య లో రైతులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ప్రకటన లో కోరారు. జిల్లా నుండే కాకుండా పలు ఇతర జిల్లాల నుండి నర్మెట్టలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ఏర్పాటుచేసిన వివిధ ఎగ్జిబిషన్, స్టాల్స్ ను గత మూడు రోజులుగా పలువురు రైతులు సందర్శిస్తున్నరన్నారు. 22న ముఖ్యమంత్రి సమక్షంలో రైతు భరోసా నిధుల విడుదల కూడా జరుగుతున్న సందర్భంగా...మన జిల్లా నుండి కూడా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని.. అందుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేసారన్నారు. 12 మండలాల నుండి 39 ప్రత్యేక ఆర్టీసీ బస్సులలో రైతులు ఈ కార్యక్రమంలో హాజరు కావడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యయన్నారు.

**జనగణన పోస్టులకు అర్హుల ఎంపిక**

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనగణన 2026 కోసం జిల్లాలో కాంట్రాక్టు ప్రాతిపదికన (16) టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు, (1) మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గత వారం రోజుల క్రితం జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు మొత్తం (243) మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగ యోగ్యత (మెరిట్) ఆధారంగా తీసుకొని (84) మంది అభ్యర్థులకు శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్ లో నైపుణ్య పరీక్ష (skill test) నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్ష (skill test)లో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన వారిని పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గాను మొత్తం (52) మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగా 1:6 రేషియోలో యోగ్యత (మెరిట్) ఆధారంగా తీసుకొని (6) మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అలాగే వారి ఇంటర్, పదవ తరగతి మార్కులను పరిశీలించి, పారదర్శకంగా ఒకరిని ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లా ఉపాధి అధికారి (ఇంచార్జి) రవికాంత్, సీపీఓ చిన కోట్యా నాయక్, సూపరింటెండెంట్ ఫణి కుమార్ పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్** : తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కుమారుడి వివాహ అనంతర విందు వేడుకలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించి,వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు,ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# అభివృద్ధి నిధులు ఎక్కడ?

- కాంగ్రెస్ బడ్జెట్ అంతా డొల్ల!
- ఆరు గ్యారంటీలు మాటల్లోనే..
- కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం తగ్గింది
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. 'ఆరు గ్యారంటీలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుంది. గానీ ఆరు పైసలు కూడా ఖర్చు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా డొల్లగా ఉంది. అందులో పెద్ద మోసం ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.3.85 లక్షల కోట్లు ఖర్చు చేసి పెద్ద ప్రాజెక్టులు పూర్తి చేశాం. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలేరు వద్ద పంచరామదా సు ప్రాజెక్టు, పాలమూరు ఎత్తిపోతల పథకం, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించాం. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులను చూపాలి.. బిఆర్ ఎస్ హయాంలో వరంగల్ హెల్త్ సిటీ కోసం రూ.1500 కోట్లతో 24 అంతస్తుల భవనం నిర్మించాం. దేవాదుల ప్రాజెక్టుకు రూ.15వెల కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశామని చెప్పారు. రైతుబంధు కింద 11 దఫాల్లో రూ.72వెల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. రైతు బీమా కింద లక్ష 35 వేల మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చెల్లించామని చెప్పారు. కాంగ్రెస్ బడ్జెట్ జీరో బడ్జెట్. అసెంబ్లీలో ప్రాంత సమస్యలు చెప్పేందుకు అవకాశం లేక, మంత్రుల ను అడగాల్సిన పరిస్థితి వచ్చింది. బిఆర్ఎస్ పోరాటం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తోంది. జనగామ జిల్లా ప్రధాన సమస్య అయిన గానుగుపాడు బ్రిడ్జి కోసం మంత్రిని నాలుగు సార్లు అడగాల్సి వచ్చింది. గతంలో మంజూరు చేసిన రోడ్లకు నిధులు కేటాయించడం లేదు. బ్రిడ్జిల నిర్మాణం పై అడిగితే ప్రభుత్వం స్పందన లేకుండా ఉంది. గతంలో అసెంబ్లీలో సమస్యలు లేవనెత్తితే సమాధానాలు వచ్చేవి. ఇప్పుడు అలాంటిది లేదు. ప్రస్తుతం కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోవడంతో పనులు చేయడానికి ముందుకు రావడం లేదు.. గతంలో ఒక కాంట్రాక్టర్ పిలిస్తే పదిమంది వచ్చే వారు. ఇప్పుడు పరిస్థితి మారింది. రైతుబంధు ఇవ్వకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం తగ్గింది. మళ్లీ అసెంబ్లీలో అవకాశం వస్తే బడ్జెట్ పై చర్చిస్తాను. ప్రాంత సమస్యలు, సాగునీటి అంశాలపై మంత్రులను మరియు ముఖ్యమంత్రిని కలిసి ప్రస్తావిస్తాను. చెరువులు నింపే అంశాన్ని కూడా అసెంబ్లీలో తీసుకెళ్తాను. ప్రస్తుత ప్రభుత్వంలో ఓ దళిత మహిళకు లోన్లు ఇచ్చి గత కలెక్టర్ ఆధ్వర్యంలో వనిత టీ స్టాల్ ను ప్రారంభించారు. దళిత మహిళకు ఇచ్చిన లోన్లతో ప్రారంభించిన వనిత టీ స్టాల్‌ను తొలగించకూడదు. టీ స్టాల్ తొలగిస్తే మహిళలు తీసుకున్న లోన్లు ఎలా చెల్లిస్తారో అధి కారులు ఆలోచించాలి..' అని పల్లా అన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చేయూత

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి 2025-2026 సంవత్సరంలో వివిధ సేవా కార్యక్రమాలు, శాశ్వత ప్రాజెక్టులకు సంబంధించిన జిల్లా గవర్నర్ అధికారిక సందర్శన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ కె. చంద్రశేఖర్ ఆర్య సహకారంతో అవసరార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతలతో ఇబ్బంది పడుతూ తోపుడు బండ్లపై చిరు వ్యాపారం చేసు కుంటున్న వారికి గొడుగులు అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో డాక్టర్ శరత్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో గూడూరులో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, క్లబ్ ప్రెసిడెంట్ చారగొండ్ల ప్రసాద్, జోన్ చైర్మన్ షీలా చంద్రశేఖర్, సెక్రెటరీ దేవసాని కృపాకర్, ట్రెజరర్ పబ్బా సంతోష్, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాఘవరావు,ఫాస్ట్ రీజన్ చైర్మన్ రాపాక విజయ్, జైపాల్ రావు, ఫాస్ట్ జోన్ చైర్మన్ నంగునూరు రవీందర్, బజ్జూరి వేణుగోపాల్,నాగమల్ల సోమన్న, చిదురాల మహేందర్, అల్లాడి వెంకన్న, పన్నీరు సారంగపాణి, వర్రె వెంకన్న, ఇమ్మడి దామోదర్, పోగు శ్రీనివాస్, రాపాక రమేష్, జోడి యాకన్న, పోగు శ్రీనివాస్, గజ్జి సంతోష్ కుమార్,వరదా రాజేశ్వర్, అబ్బాస్ అలీ, గూడూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి & శ్రీ మాచర్ల స్వరూప పుల్లయ్య, ఉప సర్పంచ్ గుగ్గిళ్ళ కళ్యాణ్ పాల్గొన్నారు.




## నేడే రైతు బంధు విడుదల

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:** తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి రైతు భరోసా నిధులను విడుదల సమయం రానే వచ్చేసింది. నేడు సీఎం రేవంత్‌రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెటలో ఈ రైతు బంధు నిధులను విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా మొదటి విడత నిధులను అధికారికంగా విడుదల చేస్తారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి విడతలో భాగంగా ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉన్న 70 లక్షల రైతుల ఖాతాల్లో రూ. 3,590 కోట్ల నగదు జమ కానుంది. 20 రోజుల అనంతరం రెండో విడతలో రూ. 2,650 కోట్లు, ఏప్రిల్ నెలాఖరున మూడవ విడత నిధులు రూ. 9 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థన చేశారు. వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : రమజాన్ నెల ఉపవాస దీక్షల అనంతరం అహ్మదీయ ముస్లిం జమాత్ పాలకుర్తి ఆధ్వర్యంలో స్థానిక ఈద్గానందు ఈద్‌ఉల్‌ఫితర్ ప్రార్థన నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా మానవులంతా శాంతి సౌబ్రాతృత్వాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మౌల్వి బషీరుద్దీన్ సాబ్ ఆకాంక్షిస్తూ ఉపన్యసించారు. ఈ ప్రార్థనలో స్థానిక అహ్మదీయ జమాత్ అధ్యక్షులు మొహమ్మద్ ఖాజా , మహమ్మద్ నజీర్ మహమ్మద్ యాకూబ్ ముహమ్మద్ భాష, మహమ్మద్ యాకూబ్, మహమ్మద్ మాషూక్, మహమ్మద్ తాహిర్ ,మహమ్మద్ మదార్, మహమ్మద్ లుక్మాన్, మహమ్మద్ తన్వీర్, మహమ్మద్ రిజ్వాన్, మమద్ ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341